షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు  తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 240 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 17 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 17 August 2024 PAGES : 8 PRICE : 3/-

## బీజేపీలో బీఆర్ఎస్


# విలీనం పక్కా



- కేసీఆర్‌కు గవర్నర్, కేటీఆర్‌కు కేంద్ర మంత్రి పదవులు: రేవంత్ రెడ్డి
- అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా హరీశ్ రావును నియమిస్తారన్న రేవంత్
- ఉన్న నలుగురు రాజ్యసభల ఎంపీలు కూడా బీజేపీలో చేరిపోతారు.
- కవితకు బెయిల్ కూడా వస్తుందని వ్యాఖ్య

హైదరాబాద్

బీజేపీ లో, బిఆర్ఎస్ విలీనం అవడం ఖాయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ కు నలుగురు రాజ్యసభ సభ్యులున్నారని ఆయన గుర్తు చేశారు. దీంతో బీజేపీ లో బిఆర్ఎస్ విలీనం అయ్యాక కవితకు బెయిల్ వస్తుందన్నారు. ఆ తర్వాత కేసీఆర్‌కు గవర్నర్, కేటీఆర్‌కు కేంద్ర మంత్రి, హరీశ్ రావుకు అసెంబ్లీలో ప్రతిపక్ష నేత పదవులు లభిస్తాయని జోస్యం చెప్పారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు జరుగుతాయని అన్నారు రేవంత్ రెడ్డి. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుకూ కీలక వ్యాఖ్యలు చేశారు. కచ్చితంగా బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని నొక్కి మరీ చెప్పారు. అనంతరం జరిగే పరిణామాలను వివరించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం తర్వాత కేసీఆర్‌ను - మిగతా3లో



## హిందువులకు రక్షణ కల్పిస్తాం..

- మోదీకి ఫోన్ చేసిన బంగ్లా సారథి యూనస్
- బంగ్లాదేశ్ తాత్కాలిక పాలకుడి నుంచి ఫోన్ కాల్ వచ్చింది: మోదీ
- బంగ్లాదేశ్ లో ప్రస్తుత పరిణామాలపై ఇద్దరం మాట్లాడుకున్నామన్న మోదీ
- హిందువులకు భద్రత కల్పిస్తామని యూనస్ హామీ ఇచ్చారని వెల్లడి
- శాంతియుత ప్రభుత్వానికి భారత్ మద్దతు ఉంటుందన్న ప్రధాని

## మహానగరంపై

# మత్తు మరక



- గచ్చిబౌలిలో రూ.4 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత
- ఎనిమిది మంది స్మగ్లర్ల అరెస్టు
- 620 గ్రాముల హెరాయిన్ సీజ్..
- రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు రవాణా

హైదరాబాద్

గంజాయి, డ్రగ్స్‌పై తెలంగాణ పోలీసులు ఉక్కుపాదం మోపినా సరే..! మహానగరంపై మత్తు మరక చెరిగిపోవడంలేదు. వారం రోజులుగా ఎక్కడో ఓ చోట పట్టుబడుతూనే ఉంది. తాజాగా మారోసారి డ్రగ్స్ పట్టుబడటం కలకలం సృష్టించింది. ఈసారి దొరికింది రాజస్థాన్‌కు చెందిన బడా గ్యాంగ్. మత్తును చిత్తు చేద్దాం.. డ్రగ్స్ రహిత తెలంగాణను సాధిద్దాం. ఈ స్లోగన్‌తో ఓవైపు తెలంగాణ సర్కార్ యుద్ధం చేస్తుంటే, - మిగతా3లో

## రేవంత్ రెడ్డి అమెరికా అధ్యక్షుడు కాబోతున్నాడు

- సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్
- మాకు రాజీనామాలు కొత్త కాదు.. రేవంత్ రెడ్డికి మోసాలు కొత్త కాదు
- రేవంత్ రెడ్డికి ఆ సంస్కారం ఉందా?
- సీఎం మీద చీటింగ్ కేసు పెట్టాలి
- దమ్ముంటే కొడంగల్‌కు రా.. రుణమాఫీపై చర్చ పెడదాం..
- సీఎం రేవంత్ రెడ్డి ఫ్రస్ట్రేషన్‌లో రంకెలు వేస్తున్నారు
- అడ్డమైన ఆంక్షలు, అర్థంలేని షరతులతో.. అన్నదాతలను నిండా ముంచారు..




హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్ వేశారు. బీజేపీలో బీఆర్ఎస్ త్వరలోనే విలీనం అవుతుందని, ఆ వెంటనే కేసీఆర్ గవర్నర్, కేటీఆర్ కేంద్రమంత్రి కాబోతున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి తొందరలోనే అమెరికా అధ్యక్షుడు కాబోతున్నాడని వ్యంగ్యంగా మాట్లాడారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ప్రెస్‌మీట్ - మిగతా3లో



## ఎమ్మెల్సీలుగా ప్రొ కోదండరాం, ఆమిర్ అలీఖాన్ ప్రమాణం

- గతంలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ పేర్లను సిఫార్సు చేస్తూ అప్పటి ప్రభుత్వం గవర్నర్‌కు ప్రతిపాదనలు
- అప్పటి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వాటిని తిరస్కరించారు
- అప్పటి గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు

హైదరాబాద్

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరామ్, జర్నలిస్ట్ అమీర్ అలీఖాన్ ప్రమాణ స్వీకారం చేశారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. వీరి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ మహేశ్ గౌడ్, ప్రభుత్వం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి - మిగతా3లో

## ఫోర్త్ సిటీ ఏర్పాటులో

# మీ విజన్ అద్భుతం

- త్వరలోనే హైదరాబాద్‌ను సందర్శిస్తా.....
- ఇండస్ట్రీ, సర్వీస్ రంగాల్లో విస్తరించే సత్తా గల నగరం...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియూ
- హైదరాబాద్‌లో పెట్టుబడులకు సానుకూలత
- ఫోర్త్ సిటీలో ఫాక్స్ కాన్ సంస్థ పరిశ్రమలు పెట్టేందుకు అవసరమైన అన్ని అనుమతులు



ఢిల్లీ

ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లతో పాటు అన్ని రంగాల్లో విస్తరించే సత్తా హైదరాబాద్ నగరానికి ఉందని అంతర్జాతీయ దిగ్గజ పారిశ్రామిక సంస్థ ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూ అన్నారు. త్వరలోనే తన బృందంతో కలిసి హైదరాబాద్ నగరాన్ని సందర్శిస్తానని ఆయన తెలిపారు. ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూ నేతృత్వంలోని ఫాక్స్ కాన్ ప్రతినిధి బృందం ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన అధికారిక నివాసంలో శుక్రవారం ఉదయం - మిగతా3లో



## అతి త్వరలో కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం తథ్యం

- కేసీఆర్‌కు ఏఐసీసీ.. కేటీఆర్‌కు పీసీసీ చీఫ్.. కవితకు రాజ్యసభ సీటు ఖాయం..!
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- కవిత బెయిల్ పై కావాలనే బీజేపీపై కాంగ్రెస్ దుష్ప్రచారం
- కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కేసీఆర్, కేటీఆర్ లను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?

హైదరాబాద్

బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుని పదవులు పంచుకున్న చరిత్ర ఆ పార్టీల సొంతం కవిత బెయిల్‌కు బీజేపీకి ఏం సంబంధం? బీఆర్ఎస్‌ను వీలీనం చేసుకుంటే బెయిల్ - మిగతా3లో

## జమ్మూ కశ్మీర్, హర్యానా ఎన్నికల షెడ్యూల్




- మొదటి ఫేజ్ ఎన్నికలు సెప్టెంబర్ 18వ తేదీన ఎన్నికలు
- మొత్తం మూడు విడతల్లో పోలింగ్ జరగనుందని ఈసీ వెల్లడి
- ఇక రెండో విడత సెప్టెంబర్ 25న, మూడో విడత ఎన్నికలు అక్టోబర్ 1న
- ఆగస్టు 20వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటిస్తామని వెల్లడి

## 70వ నేషనల్ ఫిల్మ్ అవార్డుల ప్రకటించిన కేంద్రం




- 2022 డిసెంబర్ 31 నాటికి సెన్సార్ అయిన సినిమాలకు పురస్కారాలు
- దేశవ్యాప్తంగా మొత్తం 28 భాషలలో విడుదలైన 300కు పైగా సినిమాల నుంచి అందిన నామినేషన్లు
- ఉత్తమ తెలుగు చిత్రంగా కార్తికేయ 2, ఉత్తమ తమిళ చిత్రంగా పొన్నియన్ సెల్వన్, ఉత్తమ కన్నడ చిత్రంగా కేజీఎఫ్ 2 చిత్రాలు

షణ్ముఖ
వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
2 శనివారం 17 ఆగస్టు 2024

# సూరారం లో మల్లారెడ్డి వైద్య విద్యార్థుల ఆందోళన





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 16:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న వెస్ట్ బెంగాల్ కోల్ కతా లోని ఆర్ జె కార్ మెడికల్ కళాశాల ఆసుపత్రి ఆవరణ లో ముప్పై ఒక సంవత్సరాల పీజీ విద్యార్థిని పై పాశవికంగా జరిగిన అత్యాచార ఘటనకు నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎమ్ ఎ) పిలుపు మేరకు మల్లారెడ్డి ఆసుపత్రి నుండి వైద్యులు వైద్య విద్యార్థులు సూరారం చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులు మాట్లాడుతూ వైద్యో నారాయణో హరిః" మన దేశంలో వైద్యున్ని ఒక దైవం గా భావిస్తారు, నిస్వార్థంగా తమ ప్రాణాలను సైతం లెక్క కూడా చెయ్యకుండా కోవిడ్ లాంటి మహమ్మారి నుంచి ఈ సమాజాన్ని కాపాడిన వైద్యులు దైవం తో సమానం అని, ఆ సమయం లో ఎందరో వైద్యులు తమ ప్రాణాలను సైతం కోల్పోయారని, అలాంటి ఒక గొప్ప వృత్తి లో ఉన్న డాక్టర్ ను కిరాతకంగా చిత్ర హింసలు పెట్టి మానభంగం చేసి చంపడం దారుణం అని అన్నారు. ముప్పై ఆరు గంటలు డ్యూటీ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో విశ్రాంతికి సరైన సౌకర్యం లేక తన రూం కు వెళుతుండగా ఇలాంటి సంఘటన జరగడం ఎంతో బాధాకరమని అన్నారు. అత్యాచారం చేసిన పది మందిలో ఒక్కడినే పట్టుకొని మిగితా తొమ్మిది మందిని మందిని కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నారని అత్యాచారం చేసిన నిందితుడిని బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ డాక్టర్లు డ్యూటీ డాక్టర్లు నర్సులు పారామెడికల్ సిబ్బంది వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గా ప్రమాణ స్వీకారం చేసిన ప్రొఫెసర్ కోదండరాం

**విద్యార్థి జన సమితి రాష్ట్ర నాయకులు దప్పు గోపి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగస్టు 16**

తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ కోదండరాం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శుక్రవారం అడ్డ గూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద జన సమితి రాష్ట్ర నాయకులు దప్పు గోపి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన కోదాడరాం కు శుభాకాంక్షలు తెలియజేస్తూ టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి జన సమితి రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఉద్యమకారునిగా కోదండరాం ను గుర్తించి గవర్నర్ కోటలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉద్యమకారులు విద్యార్థి జన సమితి పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం భవిష్యత్తులో విద్యాశాఖ మంత్రి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడపు పాండు గూడపు నాగరాజు రాచకొండ రమేష్ చెడే మహేందర్ పూలపల్లి రాజశేఖర్ రెడ్డి మారిశెట్టి మల్లేష్ దప్పు ముత్తయ్య దప్పు బాబు మహంకాళి అశోక్ మహేష్ దప్పు యాదగిరి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 22న చలో హైదరాబాద్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పిలుపు



**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి ఆగస్టు 16:** ఈ దేశంలో మనిషి బతకాలంటే తినడానికి తిండి ఉండడానికి ఇల్లు, కట్టుకోవడానికి బట్టలు కావాలి. కానీ ఈ అన్నింటికీ ఆధారం ఒక్కటే అది రేషన్ కార్డు ఆ రేషన్ కార్డు లేకపోతే ఉండడానికి ఇల్లు రాదు తినడానికి గాసం రాదు ఈ అన్ని కావాలంటే 22 ఆగస్టు 2024 చలో హైదరాబాద్ పోదామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరుడు రాయల వెంకట్ నారాయణ భవనం పిండిప్రోలు గ్రామంలో జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల నాయకుడు తుపాకుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బందెల వెంకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పరిరక్షణ గ్యారెంటీ కూడా అమలు చేయాలని అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజల సమస్యలు తీరాలంటే ప్రజా పోరాటాలు మార్గమని పోరాటాలు చేయనిదే ఏదైనా సాధించలేమని అన్నారు. ముఖ్యంగా రేషన్ కార్డులు పెన్షన్లు ఇళ్ల స్థలాలు ఇండ్లు ఇంటి నిర్మాణానికి పది లక్షలు రూపాయలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మికులకు పన్నెండు వేల రూపాయల పెన్షన్ వెంటనే అమలు చేయాలని గృహలక్ష్మి విద్యుత్ జీరో బిల్లులు రావడం లేదని తక్షణమే వారికి జీరో బిల్లులు వచ్చే విధంగా చేయాలని తదితర డిమాండ్లపై ఈ నెల 22 న హైదరాబాదు ఆర్టీసీ క్రాస్ రోడ్ నుండి ఇందిరా పార్క్ వరకు జరిగే ప్రదర్శన ధర్నాను అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని గోడ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు తిమ్మిడి హనుమంతరావు మండల కార్యదర్శి సోమన పల్లి వెంకటేశ్వర్లు డివిజన్ నాయకులు పులి గుజ్జు వెంకటస్వామి ఎడ్లపల్లి నవీన్ బానోతు శంకర్ గొడుగు విజయ్ గోకినపల్లి సరోజిని కలపాల జయమ్మ నామ అప్పారావు ఆరెంపల వెంకన్న పుసులూరి పుల్లయ్య మీగడ సత్యం తదితరులు పాల్గొన్నారు

# విశ్వవిశ్వానిలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు -నటుడు కెవి ప్రదీప్




**షణ్ముఖ వెలుగు మేడ్చల్ ప్రతినిధి ఆగష్టు 16:** విశ్వవిశ్వాని విద్యాసంస్థలు విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుకు నిరంతరం కృషి చేస్తుందని ప్రముఖ నటుడు నిర్మాత మోటివేషనల్ స్పీకర్ కెవి ప్రదీప్ అన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా తూము కుంట మున్సిపాలిటీ పరిధిలోని విశ్వవిశ్వాని విద్యాసంస్థల్లో ఈ బి ఏ బి ఎస్ కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల నూతన బ్యాచ్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించాలని సమాజంలో ఉన్న ప్రాధాన్యత ఉన్న కోర్సులను ఎంపిక చేసుకొని విద్యార్థులకు మంచి శిక్షణ ఇస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని అన్నారు. నూతన ఆవిష్కరణలు వ్యవస్థాపకత నైపుణ్యాభివృద్ధి కి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నారు అన్నారు గౌరవ అతిథిగా డాక్టర్ మీకు మేధా చిరంజీవి హాజరై మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు విద్యతోపాటు వారి భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా బోధన సాగిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిశ్వాని యాజమాన్యం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పలు వార్డులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ మోహన్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి రూరల్ ప్రతినిధి ఆగష్టు 16:** మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఆటోలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని తెలిపారు తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వకుంటే ఇండ్ల నుంచి వెలువడే చెత్తను స్వీకరించబడదని తెలిపారు, తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని ప్రజలందరూ సహకరించాలని కోరారు మెట్ పల్లి మున్సిపల్ స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుతామని ప్లాస్టిక్ కవర్ వాడకుండా జ్యూట్ బ్యాగులను వాడాలని పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు మురికి కాలువలు శుభ్రం చేయాలని దోమల నివారణ కొరకు యాంటీ లార్వా స్ప్రే ఫాగింగ్ చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ అశోక్ నిజాం తదితరులు పాల్గొన్నారు.

## గాజుల రామారం లో పాస్టర్ పై దాడి



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగష్టు 16:** గాజులరామారం జె ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీలోని దైవ కృప ప్రార్థనా మందిరం పాస్టర్ దైవ ప్రసాద్ పై కొంతమంది గుర్తు తెలియని యువకులు గురువారం రాత్రి తీవ్రంగా కొట్టి చర్చి అద్దాలు పగులగొట్టి లోపల వున్న అన్ని వస్తువులను చిందరవందరగా చేసి లోపల ఉన్న లైట్లు అన్ని పగులగొట్టి గందరగోళం సృష్టించారు. పాస్టర్ ప్రస్తుతం మల్లారెడ్డి హాస్పిటల్ లో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్యవర్గ సభ్యులు కల్లోజి రవి కుమార్ స్థానిక కార్పొరేటర్ శేషగిరి రావు మాజీ డిసిపి బాబురావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పాస్టర్ అధ్యక్షులు చిట్టి బాబు జనరల్ సెక్రెటరీ సైమన్ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు జపానియా సెక్రటరీ దయానిధి నియోజకవర్గం లో ఉన్న సేవకులు ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన సేవకులు ఇంకా క్రైస్తవ సోదరులు సోదరీ మణులు దాడి జరిగిన మందిరమును హాస్పిటల్ లో ఉన్న పాస్టర్ ను సందర్శించి దైవజనునికి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యపరిచారు.

## తక్కళ్లపల్లి నుండి వల్లంపల్లి వరకు గల రోడ్డుకు నిధుల మంజూరు చేయాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసిన తక్కళ్లపల్లి గ్రామ వాసులు**



**షణ్ముఖ వెలుగు కథలాపూర్ ప్రతినిధి ఆగస్టు 16 :** జగిత్యాల జిల్లా కథలా పూర్ మండలంలోని తక్కళ్లపల్లి గ్రామ రైతు సంఘం సభ్యులు గౌడ సంఘం సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు తక్కళ్లపల్లి నుండి వల్లంపల్లి వెళ్లే రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు అల్లకొండ లింగం గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ చిత్రపటాన్ని దహనం చేసిన కథలా పూర్ మండల కాంగ్రెస్ నాయకులు



**షణ్ముఖ వెలుగు కథలాపూర్ ప్రతినిధి ఆగస్టు 16:** జగిత్యాల జిల్లా కథలా పూర్ మండల కేంద్రం లో శుక్రవారం మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు పులి శిరీష ఆధ్వర్యంలో కేటీఆర్ చిత్రపటాన్ని దహనం చేశారు ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పులి శిరీష మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు నిన్నటి రోజున మహిళలు బ్రేక్ డ్యాన్స్ లు పార్టీలు బస్ లలో చేసుకోండి ఎవరు వద్దన్నారు అని అనడం కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు . కేటీఆర్ అధికారం కోల్పోయిన తర్వాత మతి భ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు ఫ్రీ బస్సు రుణ మాఫీ ఆరు గ్యారెంటీ లను అమలు చేయడాన్ని జీర్ణించుకోలేక మహిళల పై ఇలా మాట్లాడడం సరికాదన్నారు ట్విట్టర్ లో విచారణ తెలపడం కాదు. తెలంగాణ మహిళా లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు మండల బ్లాక్ అధ్యక్షుడు ఎండి అజీమ్ చేనేత రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులి హరి ప్రసాద్ సీనియర్ నాయకులు వెలిచాల సత్యనారాయణ మాజీ సర్పంచ్ కూన సులోచన శ్రీనివాస్ తలారి మోహన్ కూన అశోక్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపుతాం మేయర్ అజయ్ యాదవ్

- డ్రై డే - ఫ్రై డే తప్పనిసరిగా పాటించాలి





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి ఆగస్టు 16:** బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి అశోక్ నగర్ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రయత్నం చేస్తున్నామని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. శుక్రవారం డ్రై డే ఫ్రై డే కార్యక్రమంలో భాగంగా కమీషనర్ రామలింగం తో కలిసి అశోక్ నగర్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వర్షాకాలం వచ్చినప్పుడల్లా ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం సాగిస్తున్నారని ఇక నుండి అ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ప్రతి శుక్రవారం నాడు డ్రై డే ఫ్రై డే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ చిరంజీవి శానిటరీ ఇన్స్పెక్టర్ బీఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మర్రి లక్ష్మారెడ్డి ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కళాశాల ముందు విద్యార్థి సంఘాల నిరసన



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగష్టు 16:** ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు ఇస్తామని చెప్పి లక్షల రూపాయల అడ్మిషన్ ఫీజు తీసుకొని సీట్లు లేవని మోసం చేస్తున్న దుండిగల్ లోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ (ఎంఎల్ఆర్ ఐఏఈఆర్ ) కళాశాల ముందు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘాలు నిరసనకు దిగారు. విద్యార్థుల నుంచి కోట్ల రూపాయల్లో ఫీజులు వసూలు చేసి కౌన్సెలింగ్ కూడా పూర్తయ్యే దశకు వచ్చిన అనంతరం తమ వద్ద సీట్లు లేవని ఇతర కళాశాలలో తీసుకోవాలని వారిని మోసం చేశారని మండిపడ్డారు. ఎంఎల్ఆర్ కళాశాల అనుమతులను రద్దు చేయాలని కళాశాల యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. కళాశాల యాజమాన్యం లోపల దాక్కుని గేటు వద్ద పెద్ద సంఖ్యలో బౌన్సర్లు ను పెట్టి బెదిరింపులకు పాల్పడుతూ అడ్డగిస్తున్నారని కళాశాల సిబ్బందితో వాదోపవాదాలకు దిగారు. దీంతో ఆ ప్రాంతమంతా గందరగోళంగా మారి ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

## మెట్ పల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 16:** మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు కుంకుమ పూజలు అమ్మవారికి అభిషేకాలు అర్చనలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారపు లింబాద్రి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు సంతోషిని దంపతులు మహిళా మండలి పట్టణ అధ్యక్షురాలు పుల్లూరి మధుమిత నవీన్ వాసవి దేవాలయం అధ్యక్షుడు చాడ సురేష్ ఆర్యవైశ్య సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి యెలిమి రవి వాసవి గార్డెన్ అధ్యక్షుడు కోట కిరణ్ చిటిమెల్లి శ్రీనివాస్ దొంతుల లక్ష్మీనారాయణ పాంపట్టి సంధ్యారాణి బండారి రాధిక ఎలుగందుల షామిలి చిటిమెల్లి సురేఖ ఈ కార్యక్రమాన్ని ఆలయ పురోహితులు భాస్కర్ శర్మ బాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో సుమారుగా రెండు వందల మంది మహిళా మణులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి వార్డు కౌన్సిలర్ మర్రి పోచయ్య ఆకస్మిక మరణం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 16:** మెట్ పల్లి మున్సిపల్ వార్డు కౌన్సిలర్ మర్రి పోచయ్య ఆకస్మిక మృతి పై మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కొమిరెడ్డి జ్యోతక్క దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె ఫోన్ ద్వారా శుక్రవారం మెట్ పల్లి లోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా తమ కుటుంబంతో అనుబంధం ఉండేదని కౌన్సిలర్ గా వార్డు అభివృద్ధి కోసం తన వంతు చిత్తశుద్ధితో కృషి చేశారని అందరితో కలుపుగోలుగా ఉండే మర్రి పోచయ్య మరణం తమను కలిచి వేసిందని ఈ మేరకు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని కోరారు

# మహానగరంపై మత్తు మరక

-మొదటిపేజీ తరువాయి

మరోవైపు మత్తు ముఠాలు హద్దులు లేకుండా ప్రవర్తిస్తున్నాయి. ఎంతలా నిఘా పెట్టినా.. ఎన్ని వార్నింగ్‌లు ఇస్తున్నా.. ఎన్ని కేసులు పెడుతున్నా.. చివరాఖరకు చిప్ప కూడు పెడుతున్నా సరే.. కొందరి ప్రవర్తన మారడం లేదు. హైదరాబాద్‌లో వారం రోజులుగా నిత్యం ఎక్కడో ఓ చోట డ్రగ్స్ పట్టుబడుతూనే ఉంది. తాజాగా హైదరాబాద్ సైబర్ సిటి పరిధిలో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. గచ్చిబౌలిలో ఎస్‌వోటీ పోలీసులు తనిఖీలు చేస్తుండగా డ్రగ్స్ తరలిస్తున్న స్మగ్లర్లు పట్టుబడ్డారని పోలీసలు? తెలిపారు. నిందితుల దగ్గర నుంచి 620 గ్రాముల హెరాయిన్ దొరికిందని పేర్కొన్నారు. పట్టుబడ్డ హెరాయిన్ విలువ మార్కెట్లో రూ. 4.34 కోట్లు ఉంటుందని వివరించారు. ఈమేరకు ఎస్‌వోటీ పోలీసులు ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి సమూలంగా నిర్మూలించేందుకు టాస్క్ ఫోర్స్, ఎస్‌వోటీ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, ఎయిర్‌పోర్టులతోపాటు ప్రధాన కూడళ్లలోనూ సోదాలు నిర్వహస్తున్నారు. ఈ క్రమంలోనే వాహనాలను, అనుమానితులను ఆపి తనిఖీ చేస్తున్నారు. శుక్రవారంతెల్లవారుజామున ఎస్‌వోటీ పోలీసులు గచ్చిబౌలిలోని టెలికాంనగర్‌లో నిర్వహించిన సోదాల్లో డ్రగ్ స్మగ్లర్లు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. రాజస్థాన్ నుంచి హైదరాబాద్ మహానగరానికి డ్రగ్స్ రవాణా చేస్తున్నట్లు పోలీసలు గుర్తించారు. ఇందుకు సంబంధించి ఎనిమిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇందులో నలుగురు రాజస్థాన్‌కు చెందిన వారని పోలీసులు తెలిపారు. ఎక్కువ డబ్బులు సంపాదించాలనే అత్యాశతో చెడు మార్గాన్ని



ఎంచుకుంటున్నారు కేటుగాళ్లు. విషయం తెలిసిన పోలీసులు పక్కా ప్రణాళికతో అక్కడకు చేరుకుని.. డ్రగ్ ఫెడ్లర్‌లకు విక్రయిస్తుండగా ఎనిమిది మందిని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా గంజాయిని విచ్చలవిడిగా వాడేస్తున్నారు. చెక్ పోస్ట్‌ల దగ్గర తనిఖీలు చేస్తుంటే, రోజూ గంజాయి వాసన కంపు కొడుతోంది.

**రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు రవాణా**

హైదరాబాద్ లో డ్రగ్స్ దందా చేస్తున్న రాజస్థానీ గ్యాంగును శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. గచ్చిబౌలిలో తనిఖీలు చేస్తుండగా డ్రగ్స్ తరలిస్తున్న స్మగ్లర్లు పట్టుబడ్డారని చెప్పారు. నిందితుల దగ్గర 620 గ్రాముల హెరాయిన్ దొరికిందని పేర్కొన్నారు. పట్టుబడ్డ హెరాయిన్ విలువ మార్కెట్లో రూ.4.34 కోట్లు ఉంటుందని వివరించారు. ఈమేరకు ఎస్‌వోటీ పోలీసులు ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి సమూలంగా నిర్మూలించేందుకు టాస్క్ ఫోర్స్, ఎస్ వోటీ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, ఎయిర్ పోర్టులతో పాటు ప్రధాన కూడళ్లలోనూ సోదాలు చేస్తున్నారు. వాహనాలను, అనుమానితులను ఆపి తనిఖీ చేస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఎస్‌వోటీ పోలీసులు గచ్చిబౌలిలోని టెలికాంనగర్‌లో నిర్వహించిన సోదాల్లో డ్రగ్ స్మగ్లర్లు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. రాజస్థాన్ నుంచి నగరానికి డ్రగ్స్ రవాణా చేసిన ఎనిమిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇందులో నలుగురు రాజస్థాన్ కు చెందిన వారని తెలిపారు.

# ఎమ్మెల్సీలుగా ప్రొ కోదండరాం, ఆమీర్ అలీఖాన్ ప్రమాణం

-మొదటిపేజీ తరువాయి

తదితరులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రొఫెసర్ కోదండరామ్ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మీడియాతో కాసేపు ఇష్టాగోష్టిగా ముచ్చటించారు. తాను ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల ఉద్యమకారులు సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఉద్యమకారుల ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా తాను పనిచేస్తానని కోదండరామ్ తెలిపారు. తెలంగాణ రావడం వలనే తనలాంటి ఉద్యమకారులకు గుర్తింపు లభించిందని ఆయన అన్నారు. దీన్ని పదవిలా కాకుండా బాధ్యతగా భావించి పనిచేస్తానని చెప్పారు.

**సుప్రీంకోర్టు తీర్పుతో మార్గం సుగమం...**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 జులైలో దాసోజు శ్రవణ్‌కుమార్, కుర్రా సత్యనారాయణలను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమించాలంటూ చేసిన సిఫార్సులను అప్పటి గవర్నర్ తమిళిసై రద్దు చేయడం జరిగింది. దీంతో ఆ స్థానాల్లో ఆ తర్వాత ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను నియమించడాన్ని హైకోర్టు కొట్టివేసింది. దీనిపై సుప్రీంకోర్టు బుధవారం స్టే ఇచ్చింది. కొత్తవారి నియామకాన్ని నిలిపివేయాలన్న పిటిషనర్





విజ్ఞప్తిని తోసిపుచ్చింది. నియామకాలలో కలగజేసుకోలేమని తేల్చిచెప్పింది. దీంతో వీరి ప్రమాణస్వీకారానికి మార్గం సుగమం అయింది. కోదండరాం సార్‌గా సుపరిచితుడైన ముద్దసాని కోదండరాం 1955 సెప్టెంబర్ 5న ముద్దసాని వెంకటమ్మ, ఎం.జనార్దన్ రెడ్డి దంపతులకు జన్మించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నెన్నెల మండలం జోగాపూర్ ఆయన స్వగ్రామం. హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో డిగ్రీ, ఓయూలో పొలిటికల్ సైన్స్ విభాగంలో పీజీ, జేఎన్‌యూలో ఎంఫిల్ పూర్తి చేశారు. 1981లో ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఉద్యోగం రావడంతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పీహెచ్డీ మధ్యలో ఆపేశారు. ఓయూలో సుదీర్ఘ కాలం ప్రొఫెసర్‌గా పనిచేసిన కోదండరాం.. దివంగత ప్రొఫెసర్ జయశంకర్, ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ సహా అనేక మంది ప్రముఖ తెలంగాణవాదులతోనూ కలిసి పనిచేశారు. ఆదివాసీల హక్కులపై దివంగత నేత బాలగోపాల్, ప్రొఫెసర్ బియ్యాల జనార్దన్‌రావులతో కలిసి ఆయన పని చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ జేఏసీ చైర్మన్‌గా అన్ని పార్టీలను ఏకం చేయడంలో కీలకపాత్ర పోషించారు. క్రియాశీలంగా పని చేశారు.

**జర్నలిజంలో విశేష కృషి చేసిన ఆమీర్ అలీఖాన్**

జర్నలిజంలో విశేష సేవలందించిన ఆమీర్ అలీఖాన్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బీసీఏ, తరువాత సుల్తాన్?ఉల్?ఉలూమ్ కాలేజీ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ నుంచి ఎంబీఏ చేశారు. ఆయన సియాసత్ ఉర్దూ దినపత్రిక రెసిడెంట్ ఎడిటర్ జాహెద్ అలీఖాన్ కుమారుడు. ప్రస్తుతం సియాసత్‌లో న్యూస్ ఎడిటర్‌గా కొనసాగుతున్నారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న సియాసత్ పత్రిక ఖతర్ దేశానికి కూడా విస్తరించింది. పలు అంతర్జాతీయ ఈవెంట్లను కవర్ చేయడానికి ప్రధానమంత్రి, రాష్ట్రపతిల వెంట విదేశీ పర్యటనలకు వెళ్లారు. 1973 అక్టోబర్ 18న హైదరాబాద్‌లో జన్మించిన ఆమీర్ అలీ ఖాన్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యను అభ్యసించారు. ఆయనకు ఉర్దూతో పాటు ఇంగ్లీష్, హిందీ, అరబిక్, తెలుగు భాషలు తెలుసు.

# ఫోర్త్ సిటీ ఏర్పాటులో మీ విజన్ అద్భుతం

-మొదటిపేజీ తరువాయి

సమావేశమైంది. హైదరాబాద్ నగరానికి ఉన్న చరిత్ర.. పారిశ్రామిక సంస్థల విస్తరణకు ఉన్న అనుకూలత, అద్భుతమైన వాతావరణ పరిస్థితులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాక్స్ కాన్ బృందానికి వివరించారు. 430 ఏళ్ల కింద పునాది రాయి పడిన హైదరాబాద్ కాలక్రమంలో మూడు నగరాలుగా అభివృద్ధి చెందిన తీరును ముఖ్యమంత్రి తెలియజేశారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక అభివృద్ధిలో వైరుధ్యాలు లేకపోవడంతోనే హైదరాబాద్ వేగంగా పురోగతి చెందుతోందన్నారు.. ఆ అభివృద్ధిని మరింతగా పరుగులు పెట్టించేందుకే తాము ప్రస్తుత ప్రపంచ అవసరాలకు తగినట్లు ఫ్యూచర్ సిటీ పేరుతో నాలుగో నగరానికి (ఫోర్త్ సిటీ) రూపకల్పన చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఫోర్త్ సిటీలో విద్యా, వైద్యం, క్రీడా, ఎలక్ట్రానిక్స్-ఎలక్ట్రికల్, స్కిల్ డెవలప్‌మెంట్ ఇలా బహుముఖంగా అభివృద్ధి చేయనున్నామని చెప్పారు. ప్రస్తుత ప్రపంచానికి అవసరమైన స్కిల్స్‌ను యువతకు అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ప్రారంభిస్తున్నామన్నారు. నవ తరం



పరిశ్రమల అవసరాలు, వాటికి అవసరమైన నైపుణ్యాలు, భవిష్యత్తులో ఆయా పరిశ్రమల అవసరాలు తీర్చే మానవ వనరులను అందించేందుకు అవసరమైన సిలబస్ రూపకల్పనలో ప్రముఖ పారిశ్రామికవేత్తలను భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే స్కిల్ యూనివర్సిటీకి ఆనంద్ మహేంద్రను ఛైర్మన్‌గా, మరో పారిశ్రామిక వేత్త శ్రీనివాస రాజును వైస్ ఛైర్మన్‌గా నియమించామని తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్), రీజినల్ రింగురోడ్డు (ఆర్ఆర్ఆర్)తో పాటు హైదరాబాద్‌కు ఉన్న అన్ని అనుకూలతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి వివరించారు. ఫోర్త్ సిటీలో ఫాక్స్ కాన్ సంస్థ పరిశ్రమలు పెట్టేందుకు అవసరమైన అన్ని అనుమతులు ఇవ్వడంతో పాటు అవసరమైన మద్దతు అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూకి హామీ ఇచ్చారు. ఫోర్త్ సిటీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. పారిశ్రామిక అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తమ బృందం అమెరికా, దక్షిణ కొరియాలో పర్యటించి దిగ్గజ పారిశ్రామిక సంస్థలతో జరిపిన చర్చలు, చేసుకున్న ఒప్పందాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఛైర్మన్ యాంగ్ లియూకి వివరించారు. ఫోర్త్ సిటీ రూపకల్పనలో ముఖ్యమంత్రి దార్శనికత, పారిశ్రామిక అనుకూల విధానాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూ అన్నారు. ఫోర్త్ సిటీతో పాటు పారిశ్రామిక అనుకూల విధానాల్లో మీ విజన్ అద్భుతంగా ఉందంటూ యాంగ్ లియూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు. తాను సాధ్యమైనంత త్వరలోనే హైదరాబాద్ ను సందర్శిస్తానని తెలిపారు.

# రాష్ట్రంలో ఐదు రోజులు భారీ వర్షాలు.. ఈ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ!

బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. శుక్ర, శనివారాల్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. గంటకు 30-40కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.

ఇవాళ నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శనివారం నాడు వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆదివారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి,



ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. సోమవారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ హన్మకొండ, జనగాం, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మంగళవారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఐదు రోజుల పాటు ఆయా జిల్లాల్లో ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# 70వ నేషనల్ ఫిల్మ్ అవార్డుల ప్రకటించిన కేంద్రం

**న్యూఢిల్లీ :** 70వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. 2022 డిసెంబర్ 31 నాటికి సెన్సార్ అయిన సినిమాలకు పురస్కారాలు అందిస్తుంది కేంద్రం. దేశవ్యాప్తంగా మొత్తం 28 భాషలలో విడుదలైన 300కు పైగా సినిమాల నుంచి అందిన నామినేషన్లను 11 మందితో కూడిన జ్యూరీ పరిశీలించి ఈ అవార్డులను ప్రకటించింది. ఉత్తమ తెలుగు చిత్రంగా కార్తికేయ 2, ఉత్తమ తమిళ చిత్రంగా పొన్నియన్ సెల్వన్, ఉత్తమ కన్నడ చిత్రంగా కేజీఎఫ్ 2 చిత్రాలు నిలిచాయి. ఉత్తమ తెలుగు చిత్రం : కార్తికేయ–2 ? ఉత్తమ కన్నడ చిత్రం : కేజీఎఫ్–2 ? ఉత్తమ తమిళ చిత్రం : పొన్నియిన్ సెల్వన్ పార్ట్–1 ? ఉత్తమ మ్యూజికల్ డైరెక్టర్ రహమాన్ (పొన్నియన్ సెల్వన్–1) ? ఉత్తమ సౌండ్ డిజైన్ ? పొన్నియన్ సెల్వన్ ? బెస్ట్ సినిమాటోగ్రఫీ– పొన్నియన్ సెల్వన్ ? ఉత్తమ సహాయనటి నీనా గుప్తా ? ఉత్తమ సహాయనటుడు పవన్ రాజ్ మల్హోత్రా ? ఉత్తమ ఫిల్మ్ క్రిటిక్–దీపక్ దువా (హిందీ) ? బెస్ట్ కాస్ట్యూమ్ డిజైనర్.. కుచ్ ఎక్స్ ప్రెస్.. గుజరాతీ, నిక్కిజోషి. ? బెస్ట్ మ్యూజిక్.. బ్రహ్మాస్త్ర.. శివ (హిందీ) ప్రీతమ్ ? ఉత్తమ సంగీతం నేపథ్యం.. పొన్నియన్ సెల్వన్ 1.. తమిళ్.. మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్. ? బెస్ట్ రైటర్.. గుల్ మోహర్ : అర్పితా ముఖర్జీ, రాహుల్ వి చిట్టెల ? బెస్ట్ యాక్షన్ డైరెక్షన్.. అన్బరివు.. కేజీఎఫ్ 2 ? బెస్ట్ కొరియోగ్రఫీ.. జానీ మాస్టర్, సతీశష్ కృష్ణన్ తిరుచిత్రాంబళం తమిళ్.. ? బెస్ట్ లిరిక్స్.. ఫౌజా..(హరియాన్వీ), రచయిత.. నౌషద్ సదర్ ఖాన్. ? బెస్ట్ స్క్రీన్ ప్లే (ఒరిజినల్).. ఆట్టం.. ఆనంద్ ఏకార్షి.




**ఒకే ఏడాది రెండోసారి**

ప్రతి ఏడాది కేంద్ర ప్రభుత్వం ఉత్తమ ప్రతిభ కనబరిచిన నటీనటులకు, చిత్రాలకు పురస్కారాలు ప్రకటిస్తుంది. ఆ విషయం ప్రేక్షకులకూ తెలుసు. అది ఆనవాయితీ కూడా! అయితే, ఈ రోజు (ఆగస్టు 16, 2024) అనౌన్స్ చేశారు. మళ్ళీ ఇయర్ ఎండ్ – 2024 ఆఖరులో ఇంకోసారి అనౌన్స్ చేయడానికి రెడీ అవుతున్నారు. ఆల్రెడీ ఈ రోజు అనౌన్స్ చేశారు కదా! మళ్ళీ ఎందుకు అంటే... : ఇవాళ విడుదలైన నేషనల్ అవార్డ్స్ కొంత మంది ప్రేక్షకులకు షాక్ ఇచ్చాయి. ఎందుకు? అంటే... ఆ సినిమాలు ఏవీ లాస్ట్ ఇయర్ రిలీజ్ (కొన్ని మినహాయిస్తే) అయినవి కాదు. రెండేళ్ల క్రితం... అంటే 2022లో రిలీజ్ అయ్యాయి. కొన్ని అప్పటికి సెన్సార్ పూర్తి చేసుకున్నవి. సాధారణంగా గత ఏడాది డిసెంబర్ వరకూ సెన్సార్ పూర్తి చేసుకున్న సినిమాలకు ఈ ఏడాది పురస్కారాలు అనౌన్స్ చేస్తారు. మరి, రెండేళ్ల క్రితం వచ్చిన సినిమాలకు ఎందుకు అనౌన్స్ చేశారంటే... కరోనా కారణంగా పురస్కారాలకు మధ్యలో కొంత విరామం వచ్చింది. రెండేళ్లు గ్యాప్ వచ్చింది. అందువల్ల, అవార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ, ఎంపిక, ప్రకటన వంటివి ఆలస్యం అవుతూ వచ్చాయి. ఈ గ్యాప్ కవర్ చేయడం కోసం 2023 డిసెంబర్ 31 నాటికి సెన్సార్ పూర్తి చేసుకున్న సినిమాలకు ఈ ఏడాది ఆఖరులో అవార్డులు అనౌన్స్ చేయాలని భావిస్తున్నట్టు నేషనల్ అవార్డ్స్ కమిటీ జ్యూరీ సభ్యురాలు ఒకరు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలు, జాతీయ చలన చిత్ర పురస్కారాల కమిటీ సభ్యుల ఆలోచన ఒక్కటే... వచ్చే ఏడాదికి ఎటువంటి గ్యాప్ ఉండకూడదు. 2025లో అనౌన్స్ చేసే 72వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ 2024లో విడుదలైన సినిమాలకు ఇవ్వాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. అందుకే, 2024 ఏడాది ఆఖరులో మరోసారి అవార్డులు ఇస్తున్నారు.


# హిందువులకు రక్షణ కల్పిస్తాం..

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌లో మైనారిటీలు, హిందువులపై జరుగుతున్న దాడులపై భారత్ సహా అంతర్జాతీయ సమాజం నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఫోన్ చేశారు. బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితిపై పరస్పరం సంభాషించుకున్నారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆ విషయాన్ని మోదీ వెల్లడించారు.

"బంగ్లాదేశ్ ప్రభుత్వ చీఫ్ అడ్వయిజర్ ప్రొఫెసర్ మమహ్మద్ యూనస్ నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. అక్కడి పరిస్థితిపై ఇద్దరూ మాట్లాడుకున్నాం. ప్రజాస్వామిక, సుస్థిర, శాంతియుత, ప్రగతశీల బంగ్లాదేశ్‌కు భారత్ మద్దతుగా ఉంటుందని పునరుద్ఘాటించాను. బంగ్లాలోని హిందువులు, మైనారిటీలకు భద్రత కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు" అని మోదీ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం పడిపోవడానికి దారితీసిన అల్లర్లు, హింసాత్మక ఘటనలు, మైనారిటీ ఆస్తులపై దాడుల నేపథ్యంలో యూనుస్, మోదీ ఫోనులో సంభాషించుకోవడం ఇదే మొదటిసారి.


బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ చీఫ్ అడ్వాజయిర్‌గా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంంగా 84 ఏళ్ల నోబెల్ గ్రహీత యూనస్‌కు ప్రధాని ఇటీవల అభినందనలు తెలిపారు. మైనరిటీలు, ముఖ్యంగా హిందువులపై దాడుల ఘటనలు పెరగడంపై ఈ సందర్భంగా మోదీ ఆందోళన తెలియజేశారు.





గురువారంనాడు భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం చేసిన ప్రసంగంలో కూడా బంగ్లా అంశాన్ని మోదీ ప్రస్తావించారు. బంగ్లాలో మైనారిటీలైన హిందువుల భద్రత విషయంలో 140 కోట్ల మంది భారతీయులు ఆందోళనలో ఉన్నారని, బంగ్లా శ్రేయస్సును నిరంతరం ఆశించే భారత్ అక్కడ పరిస్థితితులు సాధారణ స్థితికి వస్తాయని ఆశిస్తోందని చెప్పారు. బంగ్లాలో మైనారిటీలు, హిందువులు సురక్షితంగా ఉండాలని కోరుకుంటోందని అన్నారు. యూనస్ సైతం ఇటీవల ఢాకాలో హిందూ దేవాలయాన్ని సందర్శించి అక్కడి హిందూ మత పెద్దలను కలుసుకున్నారు. మతమేదైనా మానవులంతా ఒక్కటేనని, హక్కులు అందరికీ సమానమేనని, ప్రజలంతా సంయమనం పాటించాలని పిలుపునిచ్చారు.

# ఎన్నికల్లో పోటీపై స్పష్టత ఇచ్చిన ఫరూక్ అబ్దుల్లా



**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీఐ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల్లో పోటీపై నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా స్పష్టత ఇచ్చారు. తాను ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్టు శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఎన్నికలు జరపాలని తాను పదేపదే కోరుతూ వస్తున్నానని, రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి చాలా కాలమైందని ఫరూక్ అబ్దుల్లా ఉన్నారు. ప్రజా ప్రతినిధులు ఉంటేనే సమస్యలు పరిష్కరమవుతాయని చెప్పారు. ప్రస్తుతానికి అయితే, నేషనల్ కాన్ఫరెన్స్ ఒంటరిగా ఎన్నికలకు వెళ్లాలని అనుకుంటోందని ఆయన తెలిపారు. ఇతర పార్టీలు పొత్తులతో ఎన్నికకు వెళ్తాయా, లేదా అనేది తనకు తెలియదని చెప్పారు.

**ఒమర్ పోటీ చేయరు..**

అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని, అయితే తన కుమారుడు ఒమర్ అబ్దుల్లా మాత్రం జమ్మూకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్నంత వరకూ పోటీ చేయనని చెబుతున్నారని ఫరూక్ తెలిపారు. జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్రప్రతిపత్తి వచ్చిన వెంటనే ఒమర్ పోటీ చేస్తారని చెప్పారు. ఒమర్‌కు తన సీటు ఖాళీ చేసి ఇస్తానని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు.

# వైద్యురాలి హత్యాచార ఘటనలో సీబీఐకి సహకరించాలి

కోల్‌కతాలో ఆర్జీ కార్ మెడికల్ కాలేజీ ఆస్పత్రి వైద్యురాలి హత్యాచార కేసు దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఈ ఘటనలో మమతా బెనర్జీ ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమైందని కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ ఆరోపించారు. ఘటనా స్థలంలోకి పెద్దసంఖ్యలో సంఘ విద్రోహ శక్తులు ప్రవేశించి ఆధారాలను మాయం చేసేందుకు ప్రయత్నిస్తున్న తీరు అత్యంత హేయమని అన్నారు. నిందితులను కాపాడాలని కొందరు కోరుకుంటున్నారని ఈ ఘటనలతో వెల్లడవుతున్నదని చెప్పారు. ఆధారాలు చెరిగిపోకుండా కాపాడాల్సిన బాధ్యత మమతా బెనర్జీ సర్కార్‌పై ఉందని కేంద్ర మంత్రి గుర్తుచేశారు. ఆరోపణలు గుప్పించే బదులు పశ్చిమ బెంగాల్ సీఎం సీబీఐ బృందానికి సహకరించాలని, ఆధారాలు కాపాడేలా చొరవ చూపాలని చిరాగ్ పాశ్వాన్ హితవు పలికారు. వైద్యురాలిపై హత్యాచార ఘటన పట్ల దేశవ్యాప్తంగా ఆగ్రహం పెల్లుబుకుతున్నదని చెప్పారు. కాగా, వైద్యురాలిపై హత్యాచార ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని సిలిగురి ఎమ్మెల్యే, రాష్ట్ర అసెంబ్లీ చీఫ్ విప్ డాక్టర్ శంకర్ ఘోష్ డిమాండ్ చేశారు. బెంగాల్‌లో మహిళలపై లైంగిక దాడులు నిత్యకృత్యమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. కందుని, పార్క్ స్ట్రీట్, మతిగర, చోప్రా, అరియదహ, కలియాగంజ్, హంష్‌ఖలి సహా పలు ప్రాంతాల్లో ఈ తరహా ఘటనలు ఆందోళన రేకెత్తిస్తున్నాయని మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని నడపడంలో విఫలమయ్యారని వెల్లడవుతున్నదని చెప్పారు. ఆర్జీ కార్ ఘటన అనంతరం ఘటనా స్థలం మీడియా కంటపడకుండా సీఎం ప్రయత్నించారని ఆరోపించారు. మహిళలపై తీవ్ర నేరాలు పెచ్చుమీరుతున్నాయని, దీదీ సర్కార్ హయాంలో మహిళలకు భద్రత కరవైందని వ్యాఖ్యానించారు. నిందితులను పట్టుకున్నా వారిని కఠినంగా శిక్షించడం లేదని ఆరోపించారు.




# ఈజిప్ట్ షిప్ నిర్బంధానికి.. హైకోర్టు ఆదేశం

**భువనేశ్వర్:** ఈజిప్ట్ దేశానికి చెందిన కార్గో షిప్‌ను నిర్బంధించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ నిర్బంధాన్ని పర్యవేక్షించడానికి స్థానిక కోర్టు సీనియర్ న్యాయమూర్తిని అడ్మిరల్‌గా నియమించింది. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు ఈ నౌక అరెస్ట్‌లో ఉంటుందని పోర్ట్ అధికారులు తెలిపారు. ఈజిప్ట్‌కు చెందిన ఎంవీ వాడి అల్ఫోస్తాన్ ఆగస్ట్ 6న ఒడిశాలోని పారాదీప్ పోర్ట్‌కు చేరుకుంది. అక్కడి నుంచి 55,000 మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజాన్ని చైనాకు రవాణా చేయాల్సి ఉంది. కాగా, తక్కువ సల్ఫ్యూరిక్ మెరైన్ గ్యాసోయిల్ రవాణాకు సంబంధించి జర్మన్ కంపెనీ ఒడిశా హైకోర్టును ఆశ్రయించింది. తమకు రూ.3.96 కోట్ల రుణం బకాయి ఉన్నందున ఆ ఈజిప్ట్ షిప్‌ను స్వాధీనం చేసుకోవాలని కోర్టును అభ్యర్థించింది. ఈ నేపథ్యంలో ఆ కార్గో షిప్ పోర్ట్ నుంచి వెళ్లకుండా నిర్బంధించాలని ఆగస్ట్ 14న ఒడిశా హైకోర్టు ఆదేశించింది. ఈ నిర్బంధాన్ని పర్యవేక్షించడానికి స్థానిక కోర్టు సీనియర్ న్యాయమూర్తిని అడ్మిరల్‌గా నియమించింది. ఈ నేపథ్యంలో కోర్టు తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు ఈజిప్ట్ నౌక అరెస్ట్‌లో ఉంటుందని పోర్ట్ అధికారి తెలిపారు. అయితే గత నాలుగు నెలల్లో పారాదీప్ పోర్టులో మూడు నౌకలు నిర్బంధానికి గురయ్యాయి.



## హైదరాబాద్ లో ఎండి ఎంఏ డ్రగ్స్ పట్టివేత



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు ఆగస్టు 16:** హైదరాబాద్ లో ఎండి ఎంఏ డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది శుక్రవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 29. 6 గ్రాముల ఎండి ఎంఏ స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ జాయింట్ సిపి ఖురేషీ శుక్రవారం ఎక్సైజ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కర్నాటక రాష్ట్రానికి చెందిన పివి రాహుల్ మహేష్ ఇద్దరు బెంగళూరులో డ్రగ్స్ తక్కువ ధరకు కొనుగోలు చేసి హైదరాబాద్‌కు వచ్చి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు.

## అల్లకట్టు సత్యనారాయణ కు లైఫ్ టైమ్ అచీవ్మెంట్ పురస్కారం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 16:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణ రెవిన్యూ డివిజన్ కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టీ ఎస్ జిల్లా అధ్యక్షులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత హార్ట్ ఫుల్ నెస్ టీచర్ అవార్డు గ్రహీత అంతర్జాతీయ హింది గౌరవ సమ్మాన్ గ్రహీత కబీర్ సమ్మాన్ గ్రహీత గురు రత్న సమ్మాన్ గ్రహీత అంతర్జాతీయ యోగ గౌరవ సమ్మాన్ గ్రహీత గ్రీన్ యొద్ద సమ్మాన్ గ్రహీత అఖిల భారత కావ్య శిరోమణి గ్రహీత శ్రీ అల్లకట్టు సత్యనారాయణ స్కూల్ అసిస్టెంట్ హింది టీచర్ కు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్బంగా శ్రీ సత్య ఇందిర ఫౌండేషన్ జైపూర్ వారు లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు (జీవిత సాఫల్య పురస్కారం )ను జాతీయ భాష హింది ప్రచారం వివిధ సేవలకు గుర్తింపు గా ఈ అవార్డు ను అందజేశారు. ఈ సందర్బంగా పలువురు ఉపాధ్యాయులు బంధు మిత్రులు అభినందనలు తెలియజేసారు.

## మొన్న డాక్టర్... నిన్న నర్సు

**న్యూఢిల్లీ :** కోల్‌కత్తా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై దేశమంతా భగ్గుమంటుండగానే మరో దారుణం జరిగింది. ఉత్తరాఖండ్‌లో ఓ నర్స్ హత్యాచారానికి గురైంది. జులై 31వ తేదీన అదృశ్యమైన ఆ మహిళ యూపీలో ఓ ఖాళీ ప్రదేశంలో శవమై కనిపించింది. ఆగస్టు 8వ తేదీన ఆమె మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. జులై 31న బాధితురాలి సోదరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కంప్లెయింట్‌పై విచారణ మొదలు పెట్టిన పోలీసులు యూపీలోని బిలాస్‌పూర్‌లో చెట్ల పొదల్లో ఆమె మృతదేహాన్ని గుర్తించారు. అప్పటికే ఆ బాడీ కుళ్లిపోయింది. ఉత్తరాఖండ్‌లోని రుద్రపూర్‌లో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో నర్స్‌గా పని చేస్తున్న బాధితురాలు..చివరి సారి జులై 30వ తేదీన కనిపించింది. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. బిలాస్‌పూర్‌లో ఓ సీసీటీవీ ఫుటేజ్‌లో కనిపించగా వెంటనే పోలీసుల బృందాలు రంగంలోకి దిగి గాలించాయి. ఆమె మొబైల్ నంబర్‌ని ట్రాక్ చేశారు. ఆ మహిళను ఓ వ్యక్తి వెంబడించినట్టు సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డ్ అయింది. విచారణలో భాగంగా పోలీసులు బరేలీ వెళ్లారు. అప్పటికే నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. పోలీసులు అన్ని చోట్లా జల్లెడ పట్టారు. హరియాణా సహా రాజస్థాన్‌లోనూ గాలించారు. నిందితుడు ధర్మేంద్ర రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ఉన్నట్టు గుర్తించారు. నిందితుడితో పాటు అతని భార్యనీ అరెస్ట్ చేసి రుద్రపూర్‌కి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఇద్దరినీ విచారించారు. తానే అత్యాచారం చేసి చంపినట్టు నిందితుడు అంగీకరించాడు. జులై 30న నర్స్ రోడ్‌పై ఒంటరిగా కనిపించిందని, ఆ సమయంలో చీకటిగా ఉందని చూసి బలవంతం చేసినట్టు చెప్పాడు. పక్కనే ఉన్న పొదల్లోకి లాక్కెళ్లి అత్యాచారం చేసినట్టు ఒప్పుకున్నాడు. అత్యాచారం చేసే క్రమంలో ఆమె ప్రతిఘటించడం వల్ల రాడ్‌తో బలంగా తలపై కొట్టాడు. చున్నీతో ఉరి బిగించి చంపేశాడు. ఆమె డెడ్‌బాడీని అక్కడే పడేసి ఫోన్‌తో పాటు రూ.30 వేల నగదుతో పరారయ్యాడు. కోల్‌కత్తా ఘటనతో ఇప్పటికే దేశమతా అలజడిగా ఉంది. ఆడవాళ్లని ఇలా హింసించి చంపే వాళ్లని వదలకూడదని పలు చోట్ల మహిళలు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే కోల్‌కత్తాలో అత్యాచారం జరిగిన హాస్పిటల్‌పై దాడి చేశారు. ఈ ఘటనపై రాజకీయంగా దుమారం రేగింది. బీజేపీయే ఈ దాడులు చేయించిందని మమతా బెనర్జీ ఆరోపించారు.

## జమ్మూ కశ్మీర్, హర్యానా ఎన్నికల షెడ్యూల్

**న్యూఢిల్లీ :** కేంద్ర ఎన్నికల సంఘం జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది. మొత్తం మూడు విడతల్లో పోలింగ్ జరగనుందని ఈసీ వెల్లడించింది. మొదటి ఫేజ్ ఎన్నికలు సెప్టెంబర్ 18వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్టు తెలిపింది. ఇక రెండో విడత సెప్టెంబర్ 25న, మూడో విడత ఎన్నికలు అక్టోబర్ 1న జరగనున్నాయి. అక్టోబర్ 4వ తేదీన ఫలితాలు విడుదల చేయనున్నట్టు ఈసీ ప్రకటించింది. దాదాపు పదేళ్లుగా జమ్ముకశ్మీర్‌లో ఎన్నికల ప్రక్రియ పెండింగ్‌లోనే ఉంది. ఇన్నాళ్లకు అక్కడ పూర్తిస్థాయిలో ప్రజలు ఎన్నుకునే ప్రభుత్వం ఏర్పాటు కానుంది. మొత్తం 90 నియోజకవర్గాలున్న జమ్ముకశ్మీర్‌లో 87.09 లక్షల మంది ఓటర్లున్నట్టు సీఈసీ రాజీవ్ కుమార్ వెల్లడించారు. వీళ్లలో 44.46 లక్షల మంది పురుషులు, 42.62 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నట్టు తెలిపారు. ఆగస్టు 19వ తేదీన అమర్‌నాథ్ యాత్ర ముగుస్తుందని, ఆగస్టు 20వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటిస్తామని వెల్లడించారు. ప్రజలు జమ్ముకశ్మీర్‌లో మార్పు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీలోగా జమ్ముకశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే ఈసీ ఎన్నికల తేదీలు ప్రకటించింది. హరియాణా ఎన్నికల తేదీలనూ ఈసీ ప్రకటించింది. అక్టోబర్ 1వ తేదీన ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనుంది. అక్టోబర్ 4న ఫలితాలు విడుదల చేయనుంది. హరియాణా అసెంబ్లీ గడువు నవంబర్ 26వ తేదీతో ముగియనుంది.

## ఆర్జీ కార్ ఆస్పత్రిలో బీజేపీ, సీపీఎం శ్రేణుల అరాచకం

కోల్‌కతాలోని ఆర్జీ కార్ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార ఘటన రాజకీయ రంగు పులుముకుంది. మమతా బెనర్జీ సర్కార్ లక్ష్యంగా విపక్షా లు విమర్శలు గుప్పిస్తుంటే కాషాయ నేతలు, కమ్యూని స్టులపై టీఎంసీ అధినేత్రి

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com